## క్లుప్తంగా

### కొత్తపల్లి సర్పంచ్‌కు అరుదైన అవకాశం


సేనాపతి దివ్య

మందస: వైఎస్సార్ సీపీ నాయకురాలు, మందస మండలం కొత్తపల్లి సర్పంచ్ సేనాపతి దివ్యకు అరుదైన అవకాశం దక్కింది. ఏపీహెచ్ఆర్‌డీఐ ఆధ్వర్యంలో ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీ ఈజ్ ఎ ఛేంజ్‌మేకర్ కార్యక్రమంలో తన వాగ్ధాటితో ప్రతిభ కనబరిచి జాతీయ మహిళా కమిషన్ కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఈ నెల 5న న్యూఢిల్లీలో జరగనున్న కార్యక్రమానికి ఆమె ప్రత్యేక ఆహ్వానం అందింది.

### ఇంటింటా సంక్షేమ ఫలాలు


పథకాల లబ్ధిని వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం టెక్కలి చిన్నబ్రాహ్మణవీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పి.హేమలత, వార్డు సభ్యులు పి.రమణబాబు, టి.లోకేశ్వరరావు, నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి మోహన్, ఎన్.శంకర్, ఎ.రాహుల్, జి.అప్పలరెడ్డి, శివకుమార్, గంతాయత్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి పనులు ప్రారంభించాలి


మాట్లాడుతున్న వంకల మాధవరావు

మందస: ఉపాధి హామీ పథకం కింద తక్షణమే పనులు చేపట్టాలని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు కోరారు. హరిపురంలోని మార్పు ట్రస్టు గ్రంథాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు పరిస్థితులు నేపథ్యంలో ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, కార్యదర్శి బైరి కూర్మారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, వంకల పాపయ్య, సవర సోమేశ్వరరావు, సవర బంగ్లా కుమార్ పాల్గొన్నారు.

### యువజన సంఘాలు బలోపేతమవ్వాలి


సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీరాంప్రసాద్

కవిటి: గ్రామాభివృద్ధి విషయంలో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు మరింత బలోపేతం కావాలని సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్ అన్నారు. గురువారం బొరివంకలో ఉద్దానం యూత్‌క్లబ్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామ పంచాయతీ నుంచి రూ.5 లక్షల నిధులు వెచ్చించి ఈ భవనం నిర్మించడం ఆనందంగా ఉందని సంఘ అధ్యక్షుడు లొట్ల దీనబంధు అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్ది సతీష్, మాజీ సర్పంచ్ బి.లక్ష్మీకామేశ్వరరావు, బల్లెడ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

### కేటీ రోడ్డు పనులు పూర్తి


తారురోడ్డు వేస్తున్న కార్మికులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డు విస్తరణ పనులు తుదిదశకు చేరాయి. ఫుట్‌పాత్, కాలువ నిర్మాణాలు పూర్తి చేసి తారువేసే ప్రక్రియ కొనసాగించారు. శ్రీనివాసకూడలి సమీపంలో మిగిలిపోయిన పనులను గురువారం పూర్తి చేశారు.

### నేడు జాడుపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

కంచిలి: మండలంలోని జాడుపూడి సచివాలయం ఆవరణలో 'జగనన్న ఆరోగ్య సురక్ష-2' శిబిరాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సర్కారు బడి.. సరికొత్త ఒరవడి




- హైస్కూళ్లలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులతో బోధన
- ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతులకు స్మార్ట్ టీవీలతో పాఠాలు

కంచిలి: సర్కారు బడి రూపురేఖలను సమూలంగా మార్చేసిన జగనన్న సర్కారు బోధనలోనూ అదే దూకుడు ప్రదర్శిస్తోంది. బోధనలో సాంకేతిక విధానానికి పెద్దపీట వేస్తూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లోనూ లేనివిధంగా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్(ఐ.ఎఫ్.పి.) డిస్‌ప్లే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. పాఠశాలల్లో బ్లాక్, గ్రీన్ బోర్డులకే పరిమితం కాకుండా ఐఎఫ్‌పీ, స్మార్ట్‌టీవీల ద్వారా బోధన ప్రారంభించడంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠాలు వింటున్నారు. హైస్కూళ్లలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులతో, ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతులకు స్మార్ట్ టీవీలతో పాఠాలు బోధించడం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుగా విద్యావేత్తలు పరిగణిస్తున్నారు.

### సులభంగా అర్థమవుతున్నాయి..



ఐఎఫ్‌పీ ద్వారా బోధించడం వల్ల పాఠ్యాంశాలు గతంకంటే బాగా అర్థమవుతున్నాయి. పదే పదే చదవకుండా బోధన అనేది చిత్రం రూపంలో ఉండటంతో ఎక్కువగా గుర్తుంటోంది. దీంతో చదువుకోవడం సులభంగా మారింది. ఏదైనా సందేహం ఉంటే ఇంట్లో ట్యాబ్‌ల ద్వారా నివృత్తి చేసుకోగలుగుతున్నాం. ట్యాబ్‌లు, ఐఎఫ్‌పీలు వచ్చిన తర్వాత పాఠాలు మరిన్ని నేర్చుకోవాలనే ఇష్టం పెరిగింది.

–బి. శైలజ, పదో తరగతి, మఠంసరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల, కంచిలి మండలం


పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాలలో స్మార్ట్ టీవీ సహాయంతో బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

| మండలం | స్మార్ట్ టీవీలు వచ్చిన స్కూల్స్ | ఐ.ఎఫ్.పి. బోర్డులు వచ్చిన స్కూల్స్ |
|---|---|---|
| ఇచ్ఛాపురం | 50 | 109 |
| కంచిలి | 19 | 47 |
| కవిటి | 23 | 73 |
| సోంపేట | 21 | 64 |
| | 113 | 293 |

### ఇవీ ఉపయోగాలు..

- చిత్రాల ద్వారా బోధన జరగడంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠాలు వింటారు.
- చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు సైతం సులువుగా పాఠ్యాంశాలు అర్థం చేసుకుంటారు.
- గతంలో గ్రాఫ్, మ్యాప్, సైన్స్ చిత్రాలు వేసేందుకు ఎంతో వ్యవధి పట్టేది. ఇప్పుడు గూగుల్‌లో ఉన్న చిత్రాలను, పాఠాలను చూపిస్తుండడం వలన సమయం ఆదా అవుతూ ఎక్కువగా బోధనకు సమయం ఉంటుంది. ఉపాధ్యాయులకు సులభతరం అవుతుంది.


మఠం సరియాపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఐ.ఎఫ్.పి. బోర్డుపై బోధిస్తున్న ఉపాధ్యాయుడు అరుణ్‌కుమార్

### ఆసక్తిగా వింటున్నారు



ఐఎఫ్‌పీలు, స్మార్ట్ టీవీలతో బోధన సులభతరం అవుతుంది. డిజిటల్ విధానంలో పాఠాలను విద్యార్థులు ఆసక్తిగా పాఠ్యాంశాలను వింటున్నారు. అనుమానాలను నివృత్తి చేసుకొంటున్నారు.

–కె.అరుణ్‌కుమార్, ఉపాధ్యాయుడు, మఠంసరియాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, కంచిలి మండలం

### విప్లవాత్మక మార్పులు..



విద్యాబోధనలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులను తీసుకొస్తోంది. మన విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడాలనే సంకల్పానికి వీలుగా అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యావిధానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– ఎస్.శివరాంప్రసాద్, ఎంఈఓ- 1, కంచిలి మండలం

## మహిళల ఆర్థికాభ్యున్నతే ధ్యేయం


మాట్లాడుతున్న ఏపీఎం గొడబ ప్రసాదరావు

మందస/ఇచ్ఛాపురం రూరల్: మహిళల ఆర్థికాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గొడబ ప్రసాదరావు అన్నారు. మందసలోని వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన లక్‌పతిదీదీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అక్క, చెల్లెమ్మలను లక్షాధికారులను చేయడమే ఈ పథకం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సీసీలు కిషోర్, తేజ, గణపతి, కూర్మారావు, అకౌంటెంట్ కల్యాణి, సీఓ రాజారావు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం మహిళా సమాఖ్య సంఘ భవనంలో 'విజన్ బిల్డింగ్'పై ఏపీఎం ప్రసాదరావు 36 గ్రామ సంఘాల అధ్యక్షులకు శిక్షణ ఇచ్చారు.

## వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి


సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

సోంపేట: వైఎస్సార్ సీపీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని మండల జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ అన్నారు. సుంకిడి సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, మండల పార్టీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ శిలగాన భాస్కరరావు, ఎంజీపురం సర్పంచ్ ఎస్.హరీష్ కుమార్ పాల్గొన్నారు.

## రఘునాథ్ మృతి తీరని లోటు


రఘునాథ్ పాడీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ పుష్ప, నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బొడ్డబడ పంచాయతీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు రఘునాథ్ పాడీ మృతి వైఎస్సార్ సీపీకి తీరని లోటు అని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. గురువారం ఆయన నివాసంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. రఘునాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, కొళిగాం, టి.బరంపురం సర్పంచ్‌లు సంతోష్ మండలా, కారంగి త్రినాథ్, లోపింటి దీనబంధురెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, లిట్టూపాడీ, ఉదయ్ బెహరా పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించండి


సబ్ కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: నియోజకవర్గంలోని జగనన్న లేఅవుట్‌లలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు విన్నవించారు. ఈ మేరకు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో లబ్ధిదారులతో కలిసి సమస్యలు వివరించారు. కొంతమంది కక్ష సాధింపు చర్యలుగా కోర్టులను ఆశ్రయించి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు రాకుండా చేశారని, ఈ విషయంలో న్యాయం చేయాలని కోరారు.

### అంధుల ఆరాధ్యదైవం బ్రెయిలీ

అంధుల పాలిట ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని వక్తలు పేర్కొన్నారు. గురువారం విద్యాసంస్థలు, కేంద్రాల వద్ద లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవం నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు హాజరై బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

–సాక్షి నెట్‌వర్క్


ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో లూయీ బ్రెయిలీకి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


సంతబొమ్మాళి: బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓలు చిన్నవాడు, అర్జునుడు


టెక్కలి/రూరల్: భవిత కేంద్రంలో లూయీ బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంఈఓలు తులసీరెడ్డి, చిన్నారావు


ఇచ్ఛాపుర: భవిత కేంద్రంలో బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ అప్పారావు, ఉపాధ్యాయులు

## సంక్షిప్తంగా..

### తాగునీటి బోరు ప్రారంభం



కాశీబుగ్గ: చినబాడాంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సొంత నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి బోరును పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుడి మృతికి సంతాపం


నర్సింహమూర్తి(ఫైల్)

నందిగాం: మండలంలోని పెద్దతామరాపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రోణగల నర్సింహమూర్తి(43) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన కొన్నేళ్లుగా పక్షవాతం బారిన పడి కోలుకున్నారు. ఇంతలోనే మృత్యువాత పడ్డారు. ఈయన భార్య పద్మ నందిగాం వెటర్నరీ కార్యాలయంలో అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని స్వగ్రామం కవిటి అగ్రహారం. నర్సింహమూర్తి మృతి పట్ల నాయకులు తమిరె దేవేంద్ర, బొమ్మాళి గున్నయ్య, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి: మండలంలోని జె.మాణిక్యపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త లక్ష్మో బిసాయి పెద్ద కోడలు సత్యవతి బిసాయి(40) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. జాడుపూడి గ్రామానికి చెందిన గాయకుడు మునకాల హేమసుందర్(41) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరి కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి గురువారం పరామర్శించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశ పాత్రో, నేతలు పలికల జయరాం, ప్రకాశ్ చంద్ర పండా, పిలక సోమేశ్వరరావు, జామి నూకయ్య పాల్గొన్నారు.

### ఆయుష్మాన్ భవ కార్డుల పంపిణీ

వజ్రపుకొత్తూరు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ అన్నారు. గురువారం బెండిలో ఈఓపీఆర్‌డీ డి.తిరుమలరావు అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అందిస్తున్న 17 సంక్షేమ పథకాల కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం నిరుపేదలకు ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం కె.జాంబవతి, ఏఓ పి.కిరణ్‌వాణి, ఏఈఓ ఎం.జ్యోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: పింఛన్ల పెంపు కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

## వాడవాడలా పింఛన్ల పండగ


కోటబొమ్మాళి: పింఛన్లు అందజేస్తున్న టెక్కలి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి

ప్రజా సంకల్పయాత్రలో అవ్వాతాతలకు ఇచ్చిన రూ.3వేలు పెన్షన్ పెంపు హామీని నిలబెట్టుకున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాటతప్పని నేతగా నిలిచారని వక్తలు కొనియాడారు. గురువారం పలుచోట్ల పెన్షన్ పెంపు కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

–సాక్షి నెట్‌వర్క్


కాశీబుగ్గ: ఎంపీడీఓ కార్యాలయంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు


సోంపేట: పలాసపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద


టెక్కలి: బొప్పాయిపురం సచివాలయం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారులు


నందిగాం: పెంటూరులో కొత్త పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి, జేసీఎస్ ఇన్‌చార్జి జయరాం


టెక్కలి: గూడేం సచివాలయం వద్ద సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారులు


నందిగాం: లట్టిగాంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారులు


టెక్కలి: గ్రామసచివాలయం-2లో పింఛన్ అందజేస్తున్న సమన్వయకర్త వాణి, ఎంపీపీ సరోజనమ్మ, సర్పంచ్ సుజాత


కవిటి: ఆర్.బైరిపురంలో కొత్త పెన్షన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

## పేద విద్యార్థికి సాయం


అవినాష్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న సర్పంచ్, తదితరులు

కవిటి: ఉద్దాన ప్రాంత పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్న చింతామణి అమ్మవారి ట్రస్టు సేవలు ప్రశంసనీయమైనవని కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. స్థానిక చింతామణి అమ్మవారి ఆలయంలో అదే గ్రామానికి చెందిన నర్సిపురం అవినాష్ అనే పేదవిద్యార్థి పాలిటెక్నిక్ చదువు నిమిత్తం ట్రస్టు ద్వారా రూ.50వేలు సాయాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు అధినేతలు ఇందిరాదేవి, చింతామణికుమార్‌కు విద్యార్థి కృతజ్ఞతలు తెలిపారు.



